# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 02 మార్చి, 2025 | పేజీలు : 08


## ముందస్తు అడ్మిషన్లపై కఠిన చర్యలు తీసుకోవాలి



వివరాలు మెయిన్‌లో...

# ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్

### ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లాలో ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఇంటర్ పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ చీఫ్ సూపరిండెంట్‌లు, డిపార్ట్ మెంటల్ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ ఈనెల 5 నుంచి 25వరకు ఉదయం 9 గంటల నుండి 12గంటల వరకు జరుగను న్న ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 17 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 4251 మంది, రెండో సంవత్సరంలో 4694 మందితో మొత్తం 8945 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు వివరించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట బందో బస్తుతోపాటు పరీక్ష కేంద్రాల లోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకు ండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ గూగుల్ మీట్ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# విద్యార్థులలో జీవననైపుణ్యాల పెంపునకు 'స్ఫూర్తి'

### జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిఆర్‌డిఒ కౌసల్యాదేవి



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు స్ఫూర్తి కార్యక్రమమని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిఆర్‌డిఓ కౌసల్యదేవిలు అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచన మేరకు విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు వి నూత్నంగా స్ఫూర్తి కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ప్రభు త్వ ఆదేశాలు, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచనల మేరకు నాల్గొవవ విడత స్ఫూర్తి కార్యక్రమాలను శనివారం సాయంత్రం జిల్లాలోని 9 మండలాలైన చెన్నారావుపేట, దుగ్గొండి, గీసుకొండ, నల్లబెల్లి, నర్సంపేట, నెక్కొండ, పర్వతగిరి, సంగెం, వర్ధన్నపేట మండలాలలోని 106 ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభు త్వ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో 6 నుండి 12 తరగతుల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో జి ల్లా స్థాయి అధికారి పర్యవేక్షణలో, అపార అనుభవం కలిగిన విశ్రాంత ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రతినిధులు నిష్ణాంతులు,సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లాలోని ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నిష్ణాంతులు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి స్ఫూ ర్తి కార్యక్రమాలు నిర్వహించారు. యూనిసెఫ్ ప్రపంచ ఆరో గ్య సంస్థ విద్యార్థుల అభివృద్ధికి జారీ చేసిన అంశాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్ర భుత్వ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ సత్య శారద విద్యార్థుల్లో స్వీయ అవగాహన సా నుభూతి నైపుణ్యాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు నిర్ణయం తీసుకునే నైపుణ్యాలు, ప్రభావంతమైన కమ్యూనికేషన్, భావోద్వేగ సమతుల్యత నైపుణ్యాలు, ఒత్తిడిని జయించే నైపుణ్యం విద్యార్థులలో కల్పిస్తూ జీవన నైపుణ్యాలపై ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మాలలో జిల్లా, మండల స్థాయి అధి కా రులు మండల ప్రత్యేక అధికారులు,106 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల ప్రిన్సిపాల్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మార్చి 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న రంజాన్ మా సం ఏర్పాట్లుపై శనివారం ఐడిఓసి కార్యాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, మున్సిపల్, విద్యుత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యుత్తు అ ధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అద నపు కలెక్టర్లు అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి శైలజ, డిఎస్పి సంపత్ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మ ల్చూర్ నాయక్, డిపిఓ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు విమానాశ్రయానికి గ్రీన్ సిగ్నల్



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతోనే మామునూరు విమానా శ్రయానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరిక అయిన మామునూరు విమానా శ్రయం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఈ ప్రాజెక్టు కోసం కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర పౌర విమానయానశాఖ శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150కి.మీ. పరిధిలో మరో విమా నాశ్రయం ఉండకూడదన్న నిబంధనను ఉపసంహరించి ఈ ప్రాజెక్టుకు మా ర్గం సుగమం నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు తీసుకోబడిందన్నారు. ఈ విమానాశ్రయం పూర్తయితే వరంగల్ జిల్లా అభివృద్ధికి మరింత ఊతం లభించనుందని ప్రాంతీయ కనెక్టివిటీ పెరుగడంతో పాటు పరిశ్రమల స్థాపనకు కూడా ఇది సహకరించనుందన్నారు.

# డిబిఎం 38 ద్వారా సాగు నీరందించాలి

### నీటి సమస్యపై ఇఎన్‌సితో మాట్లాడిన మధుసూధనా చారి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సాగునీటి కొరత వల్ల పంటలు ఎండిపోయే పరిస్థి తులు ఉత్పన్నమయ్యాయని డిబిఎం ద్వారా రైతులకు నీరు అందించి అదకోవాలని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనా చారి కోరారు. ఈ విశయంపై ఇరిగేషన్ ఈఎన్‌సీతో చరవాణిలో మాట్లాడారు. డిబిఎం 16,18,38 కాలువల్లో నీటి విడుదల స్థాయి పెంచాలని తద్వారా చలివాగు,పెద్దవాగు ద్వారా పొలాలకు నీరు అందేలా చూడాలని అన్నారు. డిబిఎం 38 ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరందేలా చర్యలు చేపట్టాలని కోరారు.ముచ్చర్ల నాగారం లో లెవల్ తూము ద్వారా నీటిని పెద్ద వాగుకు విడుదల చేసి పంటలను కాపాడాలని ,అన్నం పెట్టే రైతన్నల ఆక్రందనలను ప్రభుత్వం అర్థం చేసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని ఈఎన్‌సీకి సూచించారు.

# అమరులైన మాదిగ వీరులకు ఘన నివాళులు

**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఎమ్మార్పీస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ పోరులో అమరులైన మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ మాట్లాడుతూ... పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఎస్సి ల రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 1న సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ తీర్పును స్వాగతిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన మాదిగ అమరవీరులకు అంకితం చేస్తూ మాదిగ అమరవీరుల ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో



ఎమ్మార్పీస్ జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ, జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ, జిల్లా నాయకులు నద్దునూరి ప్రసాద్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు ఇసంపల్లి రమేష్ మాదిగ, మండల కార్యదర్శి ఇసంపల్లి చంద్రమౌళి మాదిగ, మండల నాయకులు ప్రభాకర్ మాదిగ, పుల్ల శ్రీనివాస్ మాదిగ, అంకిల్ల రాజమల్లు మాదిగ, అంబటి భూమయ్య, మాట్ల శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సమష్టిగా పోరాడుదాం.. అండగా నిలబడుదాం

జనని హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్



**ప్రజాపక్షం/హనుమకొండ:** జర్నలిస్టులు అనేక సమస్యలకు గురవుతున్నారని జనని హౌసింగ్ సొసై టీ అధ్యక్షులు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన జర్న లిస్టుల జనని హౌసింగ్ సొసైటీ మొదటి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అందరి కోసం ఒకరు, ఒకరి కోసం అందరూ సమిష్టిగా నిలబడాలనే జర్నలిస్టుల భవిత కోసం సొసైటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జర్నలిస్టులకు చేయూత, అండ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో సొసైటీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. సొసైటీలో ఉన్న అందరికీ చేయూతగా ఒకరికొకరుసహాయ సహకారాలు అందించుకుంటూ ముందుకు సా గాలన్నారు.ఉపాధ్యక్షుడు జయపాల్, కోశాధికారి దామోదర్, ఆర్గనైజర్ వెంకన్న సంఘ సభ్యులు, రిజిస్ట్రేషన్ అధికారులుపాల్గొన్నారు.

## అగ్నిగుండాలతో ముగిసిన బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో జరిగిన బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం జరిగిన అగ్నిగుండాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిశాయని ఆలయ ఈవో మోహన్‌బాబు తెలిపారు. గత నాలుగు రోజులుగా ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా శనివారం ఉదయం ప్రాతఃకాల సమయంలో అగ్నిగుండాలను నిర్వహించారు. అనంతరం 21కేజీల పెరుగన్నంతో శ్రీసోమేశ్వర స్వామి వారికి మహా అన్నపూజను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో మోహన్‌బాబు, ఎస్ఐలు పవన్‌కుమార్, లింగారెడ్డి, ఆలయ సూపరిండెంట్ వెంకటయ్య, ఆలయ అర్చకులు డీవీఆర్ శర్మ, అనిల్‌కుమార్ శర్మ, సంతోష్ శర్మ, శ్యాం శర్మ, రథసేవకులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనిది



ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గండి సురేష్



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** జాతి కోసం ప్రా ణాలు త్యాగం చేసిన అమరవీరుల త్యాగం మరువలేనిదని, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గండి సురేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ వద్ద, మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా, అమరుల, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సామాజిక సమానత్వపు పోరులో అస్థిత్వపు, ఆత్మగౌరవ జెండా చేతబట్టి భావితరాల భవిష్యత్తు కోసం, విలువైన, ప్రాణాలను కోల్పోయిన మాదిగ అమరవీరుల, మరణం, తీరని లోటు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్, జిల్లా నాయకులు, కానుగంటి కవిత, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు, నల్ల ఉపేందర్, గండి కరుణాకర్, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి లు, చింతల కర్ణాకర్, చింతల చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ నాయకులు, సంజన రమేష్, గడ్డం నాగరాజు, కుంటి రామచందర్, బర్రె మల్లేష్, ప్యాట మహేందర్, కార్తీక్, బర్రె మధు, యారా పరుశరాములు, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** వీరులకు మరణం లేదని, జగతి ఉన్నంత కాలం సజీవంగా ఉంటారని, మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మహాజన సోషల్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రడపాక ఆదాం మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు గాదెపాక మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు ఇల్లందుల రాంబాబు, నాయకులు యాకనాదం, కొమురయ్య, తిమోతి, శ్రీనివాస్, చంద్రయ్య, సమ్మయ్య, యాకయ్య, పద్మ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ వేలేరు :** ఎస్‌సీ ఎస్‌టీ వర్గీకరణ పోరులో మరణించిన అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ వారి ఆశయాలకు అణుగునంగా ఉద్యమాలను కొనసాగిస్తామని ఎంఆర్‌పిఎస్ వేలేరు మండల అధ్యక్షుడు మనోజ్‌కుమార్ కుమార్ అన్నారు.శనివారం వేలేరు మండలకేంద్రంలోని అమరవీరుల స్తూపం సమీపంలో ఎంఎస్‌పిఎస్ మండల అధ్యక్షుడు కనుకం రాజ య్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మంద క్రిష్ణ మాదిగ అట్టడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమాన్ని ప్రారంభించి బడుగుబలహీన వర్గాల హక్కులకోసమేకాకుండా అణగారిన బడుగు బలహీనవర్గాల కోసం కృషి చేశారన్నారు. కార్యక్రమంలో కనుకం రాజయ్య,మిడిదొడ్డి శ్రీకాంత్,రామంచయేసు,జోగు మల్లయ్య,హనుమకొండ గిరిప్రసాద్,సంజీవ్, యాకూబ్, కొయ్యడ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ముల్కనూర్ పోలీసులు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఓ మహిళ రోడ్డు పక్కన కొన్నిరో జులుగా నడవలేని దీనావస్థలో ఉందనే సమాచారంలో సహాయం అందించేందుకు పోలీసులు తక్షణమే స్పందించారు. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మహిళ డెయిరీ సమీపంలోప్రధానరహదారి పక్కన లేవలేని స్థితిలో కనిపించగా స్థానికులు ముల్కనూర్ పోలీసులకు సమాచారం అందించారు. మాటలు, కళ్లు తెరిచి చూడలేని అనారోగ్య స్థితిలో ఉన్న బాధితురాలిని ఎస్ఐ సాయిబాబు పోలీసు సిబ్బంది, 108 అంబులె న్స్‌లో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. అదే స్థలంలో వారం రోజులుగా ఎండలోనే ఉంటుందని దారిన వెళ్లేవారు చెబు తున్నారు. ఆమె వద్ద దొరికిన ఆధార్ కార్డులో వనపర్తి జిల్లా గోపా ల్‌పేట మండలం కొంకలపల్లి గ్రామం పేరు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## అగ్నిమాపక యంత్రాలపై అవగాహన

జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** అగ్నిమాపక యంత్రాలపై సిబ్బంది ప్రతి ఒక్కరు అవగాహన పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యా లయంలోని సమావేశ మందిరంలో అగ్నిమాపక యంత్రాల వినియోగంపై కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి శిక్షకులతో శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా జేసి పింకేష్‌కుమార్ హాజరై మాట్లాడుతూ అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్నిమాపక యంత్రాలపై పూర్తి స్థాయిలో అవగాహన పొందాలని, వాటి పనితీరును తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ఎకె మన్సూరి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ మహోత్సవానికి విరాళం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో బీరప్ప కళ్యాణ మహోత్సవానికి సామాజిక సేవకుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ తమ్మడపలిలో త్వరలో జరుగబోయే శ్రీబీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవానికి గొల్లకురుమలు అడిగిన వెంటనే తన వంతుగా సంఘానికి రూ.30వేలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా గొల్లకురుమలు మాట్లాడుతూ విద్యానాథ్‌పై బీరప్ప ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల కవిత రాజు, కొడవటూర్ మాజీ డైరక్టర్ రాజు, మేకల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనం విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలోని వాణి హైస్కూల్‌లో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యాబోధన చేశారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో పాఠశాల ప్రిన్సిపల్‌గా చిలుముల యశస్విని, డీఈవోగా రమ్య, ఎంఈవోగా గంగం వర్షిత, డిప్యూటీ డీఈవోగా పురాణం ఊహిత, ఉపాధ్యాయులుగా తెలుకంటి అనికేత్, మిగతా విద్యార్థులు వ్యవహరించి వారి అనుభవాలను పంచుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వాణి హైస్కూల్ ప్రిన్సిపల్ భాస్కరుని సుమలత మాట్లాడుతూ సమాజంలోని విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుని కృషి అనిర్వచనీయమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్వేత, శ్రీలత, భవాణి, పద్మ, మౌనిక, స్వాతి, కావ్య, శ్రీనివాస్, హైమావతి, కపిల్‌దేవ్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థినులు




**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్, కాలేజీకి చెందిన విద్యార్థినులు హెచ్ హర్షిణి, సీహెచ్ అక్షయ, వర్ష, సాత్విక, సీహెచ్ భవాణి, బి ఇందు జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎన్ వరలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎన్ అనిత తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయిలో విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈనెల 1వ తేదీ నుండి నల్గొండ జిల్లాలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపల్ ఎన్ వరలక్ష్మి, వ్యాయామ ఉపా ధ్యాయు రాలు అనిత, ఉపాధ్యాయులు అభినందించారు.

## విద్యార్థులకు పరీక్షప్యాడ్స్ పంపిణీ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు రాసే ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థి నులకు పెన్నులు, పరీక్ష ఫ్యాడ్‌లను మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ గంటా రవీందర్, ఎస్ఐ లింగారెడ్డి, ఎంఈవో పోతుగంటి నర్సయ్యలతో కలిసి గంటా రవీందర్ 150 మంది విద్యార్థినులకు అందజేశా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి వంట సామాగ్రి, ఆర్థిక సాయం



### మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని చంద్రు తండా గ్రామంలో బానోత్ ఇక్కమ్మ ఇల్లు కాలిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం ఇచ్చి వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. వంట సామగ్రి తో పాటు బియ్యం, దుప్పట్లు, ఆర్థిక సాయం అందించారు. ఇల్లు కాలిపోయిన బానోత్ ఇక్కమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ లక్ష్మీనరసింహ, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి, ఇరుప విజయ, పుర్రి స్వరూప, తాటి శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## హేమాచలంలోభక్తుల రద్దీ

**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం మల్లూరులో హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చుంచు లక్ష్మి ఆది లక్ష్మి అమ్మవార్ల దర్శనానికి శనివారం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొదటగా చింతామణి జలపాతం వద్దా పుణ్య స్థానాలు ఆచరించి అనంతరం స్వామివారిని దర్శనానికి ఆలయం పైన ఇసుక వేస్తె రాలనంత భక్తులు హాజరై హరి నామస్మరణతో నృసింహ స్వామి ఆలయం మార్మోగింది. దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు వారి పేరు మీద స్వామి వారికి అర్చనలు అభిషేకాలు చేసి తీర్ధ ప్రసాదాలు శేష వస్త్రలు అందజేసి పుత్ర సంతానం లేని దంపతులకు శని ఆదివారం అందించే స్వామి వారి పసుపు కుంకుమ నాబిచందనం ప్రసాదాలు భక్తులకు అందజేశారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జిఎస్సార్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కొరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని, ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శనివారం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే ఒక ప్రకటనలో తెలిపారు. మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కొరకు సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు లేఖలు అందజేసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

## దివ్యాంగులకు యూడిఐడి నంబర్‌ను కేటాయించాలి

### సెర్ప్ సిఇఒ దివ్య దేవరాజన్



**ప్రజాపక్షం/జనగామటౌన్:** ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నంబర్‌ను కేటాయించాలని సెర్ప్ సిఇఒ దివ్య దేవ రాజన్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసెబులిటి ఐడీ జారీ, సౌర విద్యుత్ ప్లాంట్లపై అన్ని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. అనంతరం సీఈవో దివ్య మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీకి బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. సిబ్బందికి యూడిఐడి దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించాలన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల్లో స్థలాలను గుర్తించడం జరిగిందని అక్కడ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటుచేసే విధంగా డీపీఆర్‌లను తయారుచేయాలని సూచించారు.ఈ సమావేశంలో డీఆర్డీవో వసంత, డీడబ్ల్యూవో ఫ్లోరెన్స్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ గోపాల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన పంట పొలాల పరిశీలన



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** నవాబుపేట రిజర్వాయర్ నుండి నీళ్లు వదిలి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగార రమేష్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఆవుల ఉప్పలయ్య పంట పొలాలను సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ సీజన్లో నవాబుపేట రిజర్వాయర్ నుండి నీళ్లు వదిలిపెడితే బంజెర, నీర్మల, కామారెడ్డిగూడెం, సీతారాంపురం గ్రామాలతో పాటు తదితర గ్రామాలలో ఉన్న రైతులు పంటలు పండించుకునే అవకాశం ఉందన్నారు. భూగర్భజలాలు పడిపోయి నీళ్లు అండక పొట్టదశకు వచ్చిన వరిపంటలు ఎండిపోతున్నాయన్నారు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, కావున ఎండిన పంట పొలాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.50వేల నష్టపరిహారం అందించాలని లేదంటే రైతులను సమీకరించి సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతాంగ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెడ్డిరాజుల నారాయణ, కులుసోతు మాలు, చింత మైసయ్య, నంగునూరు సారయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**ప్రజాపక్షం/టేకుమట్ల :** మండలం లోని సోమనపల్లి గ్రామానికి చెందిన మారపెల్లి రాజాకొమురయ్య ప్రమాదశాత్తు మరణించగా వారి కుటు ంబాన్ని సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేష్ యాదవ్, పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. మాజీ ఉప సర్పంచ్ ఉమా దేవేందర్, మాజీ వార్డ్ సభ్యులు అబ్బేంగుల పోశాలు, చిక్కుల్ల రవికుమార్, బండ స్వరూప బిక్షపతి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే తపాలా సేవలు



**ప్రజాపక్షం/రేగొండ:** ప్రజల వద్దకు పోస్ట్ ఆఫిస్ సేవల కార్యక్రమంలో భాగంగా పరకాల ఏఎస్పీ అనంత్ రామ్ నాయక్ శనివారం గోరి కొత్తపల్లి మండలం రాజక్కపల్లి, చెన్నాపూర్, చిన్నకోడే పాక గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆసరా పెన్షన్, ఉపాధి హామీ నగదు ను లబ్ధిదారులకు అందించారు. నిస్సాహాయక పెన్షన్ దారులు కొండేటి సూరమ్మ కు ఇంటి వద్దకే వెళ్లి ఫించన్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోస్ట్ ఆఫిస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోస్ట్ ఆఫిస్ ఇన్స్యూరెన్స్ సేవలలో భాగంగా కేవలం రూ.755/ లకే రూ.15లక్షల ప్రమాద భీమా సౌకర్యాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని అని అన్నారు. తపాలా శాఖ మినీ ఏఇఎం సేవలను ప్రజలు సద్వియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది సంతోష్, కృష్ణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అధికారులు అయిన వేళ



**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో తిమ్మంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి విద్యార్థులకు శనివారం స్వయం పరిపాలన దినోత్సవం సమావేశం ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేయగా విద్యార్థిని విద్యార్థులు వివిధ అంశాలలో వారి ప్రతిభను ప్రదర్శించడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారిగా యాట అక్షయ మండల విద్యాశాఖ అధికారిగా గోమాసు గణేష్ ప్రధానోపాధ్యాయులుగా దుర్గం పల్లవి ప్రభుత్వ అధికారులుగా పలు విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ కనపర్చారు ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయులు పెనక సత్యనారాయణ, ఉపాధ్యాయులు చేరాల సత్యనారాయణ, మద్దెల నాగేశ్వరరావు, కుర్స సారయ్య, ఎస్వీఆర్ చారి, విష్ణుమూర్తి, రమాదేవి, వరలక్ష్మి పాల్గొన్నారు.

# అమరుల త్యాగఫలమే ఎస్‌సి వర్గీకరణ తీర్పు









### ఘనంగా మాదిగ అమరవీరులకు నివాళులు

**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి:** అమరవీరుల త్యాగాలు వృధా కాదని, అమరుల పోరాట ఫలితమే ఎస్సి ఎబిసిడి వర్గీకరణ తీర్పు అని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ కొనియాడారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాదిగ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కళాకారుల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ మచ్చ దేవేందర్ హాజరయ్యారు ఈ సందర్భంగా అంబాల చంద్రమౌళి మాదిగ మా ట్లాడుతూ, మూడు దశాబ్దాల మాదిగల లో ఉండబడే 59 ఉపకులాల ఏబిసిడి ల వర్గీకరణ ఉద్యమ పోరాటంలో రాజకీయ పార్టీలు మాదిగల పట్ల ఏబిసిడిల వర్గీకరణ పట్ల చేస్తున్న అలసత్వం నిర్లక్ష్యం కారణంగా గాంధీభవన్ ముట్టడి కార్యక్రమంలో ప్రాణత్యాగాలు చేశారని,వర్గీకరణ ఈ ప్రభుత్వాలు జరగనియ్యవని మనస్సు బరువెక్కి మా ప్రాణాలు బలిపెడితే నన్న ప్రభుత్వాలు వర్గీకరణ చేస్తాయని భావించిన మరి కొందరు సోదరులు పెట్రోలు పోసుకొని ఆత్మ హత్యలు చేసుకోవడం జరిగినదన్నారు. అనంతరం రాష్ట్ర కళాకారుల సంఘం కోఆర్డినేటర్ మచ్చ దేవేందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, పట్టణ అధ్యక్షులు రేణికుంట్ల రవి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధ్యమయిందని మహాజన సోషలిస్టు పార్టి జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాజన సోషలిస్ట్ పార్టి మండల అధ్యక్షులు సుంచు సురేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జేరిపోతుల సుధాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి ఘ నంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టి జిల్లా నాయకులు దర్శనాల రవి మాదిగ, మహ్మద్ రఫి, మచ్చ అబ్బయ్య, బైరపాక నర్సింగరావు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గంధమాల ఉదయ్, నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఎబిసిడి వర్గీకరణ సాధన కోసం అమరులైన అమ రవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్‌లో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకుడు చెరి పెల్లి యాదగిరి స్వామి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయ కులు దండు రామచంద్రు, జలగం నరేష్, బొంకూరి ఉప్పలయ్య, భాస్కర్, వెంకటయ్య, ఎల్లయ్య, కృష్ణ, ప్రశాంత్, భరత్‌కుమార్, పవన్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని హను మాన్ సెంటర్ లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్నం స్వామి మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమర వీరుల దినోత్సవం పురస్కరించుకొని మాదిగ అమరవీరుల చిత్రపటాలకు శనివారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాదిగ సీనియర్ నాయకులు చెన్నం ఎల్లయ్య, బల్సుపాటి రాజు, అరిక్కిల్ల వేణుమాదిగ, కర్నె ఓంకార్, చెన్నం ఆదినారాయణమాదిగ, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఆధ్వర్యంలో మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం వేడుకలు సందర్భంగా మాదిగ రిజర్వేషన్ ఉద్యమంలో ప్రాణా లను అర్పించిన అమరులు అయిన వారి చిత్ర పటలకు పూల మాలలుతో స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు వెంపెల్లి సమ్మయ్య మాదిగ, పరికి శ్రీను మాదిగ, వెంపెల్లి వీరాస్వామి మాదిగ, లంజపెల్లి రవి మాదిగ, నైనారపు కేశవులు మాదిగ, గాజర్ల రాజు మాదిగ పాలొగొన్నారు.


## వ్యాపారిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు..

**ప్రజాపక్షం/రామాయంపేట,:** చికెన్ సెంటర్ వ్యాపారిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాల్‌రాజ్ తెలిపారు. పట్టణంలోని సిద్దిపేట క్రాస్‌రోడ్ లో చికెన్ సెంటర్ నిర్వహిస్తున్న మెహమ్మద్ హిర్ఫాన్‌పై రామాయంపేటకు చెందిన మెహమ్మద్ ఇబ్రహీం ఎలియాస్ ఎబ్బు అను వ్యక్తి పాత కక్షలతో చికెన్ సెంటర్ వ్యాపారిపై చేతులతో, కత్తితో దాడి చేశాడన్నారు. బాదితుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బార్‌లో చోరీ కేసు నమోదు

**ప్రజాపక్షం/రామాయంపేట,:** పట్టణంలోని అమృత బార్‌లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు పిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ బాల్‌రాజ్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం శుక్రవారం రాత్రి 12గంటల సమయంలో బార్ మూసివేని శనివారం ఉదయం బార్ తెరువగా దొంగతనం జరిగినట్లు గ్రహించిన సిబ్బంది పోలీసులకు పిర్యాదు చేశారు. బార్ కిటికిలు ధ్వంసం చేసి అందులో గల డబ్బులు, సిగరేట్ ప్యాకెట్లు, మద్యంతో పాటు సుమారు 25వేలు చోరీకి గురైనట్లు బార్ యజమాని జలగం నాగేశ్వర్‌రావు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జనరేటర్ తుప్పు పట్టినా పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/రేగోడ్:** మండల అధికారులకు వీడియో కాన్సరెన్స్ నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన జనరేటర్ అలంకార ప్రాయంగా మారింది ప్రజాధనం వృధాగా పోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు రేగోడ్ మండల పరిషత్ కార్యలయం వద్ద 2007 సంవత్సరంతలో జనరేటర్ బిగించారు అప్పట్లో జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు నిర్వహించే వీడియో కాన్సరెన్స్ తిలకించేలా మండల అధికారులకు సౌకర్యాలు కల్పించారు టీవీ పరికరాలతో పాటు విద్యుత్ అంతరాయంకు జనరేటర్ ఏర్పాటు చేశారు అప్పటి నుండి జనరేటర్ వాడకపోగా అలంకార ప్రాయంగా ఉంది వీడియో కాన్సరెన్స్ పరికరాలు మాయమైపోగా జనరేటర్ తోప్పు పట్లిపోతుంది జనరేటర్ వినియోగించుకుంటే మండల పరిషత్ కార్యలయం తో పాటు వెలుగు ఉపాధి హామీ కార్యలయం విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు ఉపయోగపడేదని ప్రజలు ఆరోపిస్తునారు ఇప్పటికైనా ఉన్నతా అధికిరులు స్పందించి జనరేటర్ రిపేర్ చేయాలని ప్రజలు కోరుతున్నారు

## ఏడుపాయల మంజీరా నదిలో ఇద్దరు యువకులు మృతి





**ప్రజాపక్షం/కొల్చారం :**ప్రమాదవశాత్తు మంజీరా నది రెండవ పాయ నీటి మడుగులో మునిగి ఇద్దరూ యువకులు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని ఏడుపాయల మంజీరా నదిలో చోటు చేసుకుంది. ఎస్సై మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ ఇందిరానగర్ కాలనీకి చెందిన, ఆసిఫ్ నగర్ హైదరాబాద్ కు చెందిన నిన్నేకర్ కృష్ణ, మిల్కీకర్ శ్యాం కుమార్ వారి కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం ఏడుపాయల వన దుర్గ మాత జాతరకు వచ్చినారు. తమ కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి ఏడుపాయల ఆలయ సమీపంలోని పోతం శెట్టి పల్లి శివారులోని మంజీర నది రెండవ బ్రిడ్జ్ వద్ద ఎడమవైపు నాగల మంజీరా నది నందు స్నానానికి వెళ్లి స్నానం చేస్తుండగా మృతులు కృష్ణ 18 సంవత్సరాలు శ్యామ్ కుమార్ 21 సంవత్సరాలు నదిలో ఈత కొట్టుచుండగా దమ్ము సరిగా ఆడకుండా ప్రమాదవశత్తు నీటిలో మునిగిపోయి చనిపోయారు. అక్కడే ఉన్న మృతులకు కృష్ణ అన్న అంబదాస్ నీటిలోకి వెళ్లి కాపాడే ప్రయత్నం చేసిన అప్పటికే మునిగిపోయినారు. వెంటనే పక్కనే ఉన్న గజ ఈతగాల్ల తో ఇట్టి విషయం తెలుపగా బేస్త కాశీరాం, బెస్త శాలయ్యలు వెంటనే నీటిలోకి వెళ్లి గాలించి మృతులను ఒడ్డుకు తీసుకొని వచ్చి చూడగా అప్పటికే ఇద్దరు మరణించినారు. నిన్నేకర్ గోపాల్ ఫిర్యాదు మేరకు ఎస్సై మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## గజ్వేల్ కేంద్రంగా...కోటి తలంబ్రాల దీక్షకు శ్రీకారం

### రామకోటి రామరాజు నిర్వీరామ కృషి, పట్టుదల అమోఘం

### ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి




**ప్రజాపక్షం/గజ్వేల్:** శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా భద్రాచల క్షేత్రంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణంలో గోటితో ఓలిచిన తలంబ్రాలు వినియోగించనుండగా, అ గోటి తలంబ్రాలను తీర్చిదిద్దే అవకాశం తెలంగాణ ప్రాంతం నుండి గజ్వేల్ శ్రీరామకోటి భక్త సమాజానికి దక్కడం ఇక్కడి భక్తుల అదృష్టమని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీ మురళి కృష్ణాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. గజ్వేల్ ప్రాంతం నుండి ముచ్చటగా మూడోసారి గోటి తలంబ్రాలు తీర్చిదిద్ది పంపించే అవకాశం దక్కడం ఇక్కడి హైందవుల పూర్వజన్మ సుకృతమని స్పష్టం చేశారు. భద్రాచల దేవస్థానం వారు రామకోటి రామరాజు సేవలను గుర్తించి ఇలాంటి అద్భుత కార్యక్రమం అప్పగించడం అయన రామభక్తికి నిదర్శనమని అన్నారు. వచ్చే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి కోటి తలంబ్రాలు సిద్ధం చేసే క్రమంలో రామరాజు కృషి అత్యంత అమోఘమని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జశ్వంత్ రెడ్డి, యెల్లు రాంరెడ్డి, పేర్ల శ్రీనివాస్, యెలగందుల రాంచంద్రం ఉప్పల వెంకటేశం, దూబకుంట మెట్రాములు, అత్తెల్లి శ్రీనివాస్, బింగి స్వామి, ఉప్పల మధు, బండారు మహేష్, మెతుకు నర్సింలు, పాలకొల్లు వెంకట్రాంరెడ్డి, బల్లి నాగరాజు, అయిల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### పిడిఎస్ యూ విజృంభణ నాయకుల డిమాండ్




**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :**ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్ యూ విజృంభణ నాయకులు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో శనివారం పిడిఎస్‌యూ (విజృంభణ) ఆధ్వర్యంలో జిల్లా నాయకులు గడ్డం మహేష్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్ హాజరై మాట్లాడారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల డబ్బులు చెల్లించి తమ సర్టిఫికెట్స్ తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. అదే విధంగా ప్రైవేట్ కళాశాలల ఫీజులు, వేధింపులు పెరిగాయని, ప్రభుత్వానికి, ప్రైవేట్ కాలేజీలకి మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో ఫీజులు అందకపోవడం వలన విద్యార్థుల సమగ్రంగా విద్యను అభ్యసించలేకపోతున్నారన్నారు. పేద రైతు కుటుంబాల విద్యార్థులు ఫీజులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా చూస్తున్నాము. కాబట్టి తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో 15 నిధులను విద్యారంగానికి కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, సంవత్సరం గడుస్తున్న కేటాయించలేదని ధ్వజమెత్తారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏపూరి పవన్, జిల్లా నాయకులు గడ్డం మహేష్, సురేష్, వినోద్, డిగ్రీ కళాశాల విద్యార్థులు రమేష్, వెంకటేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ప్రాణ త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్

**ప్రజాపక్షం/కొల్చారం:**మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా కొల్చారం మండల శాఖ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రంగంపేటలో అమరవీరులకు ఘన నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరవీరుల ప్రాణ త్యాగ ఫలితమే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అని మల్లేశం గౌడ్ అన్నారు. అమరవీరుల త్యాగాలను జాతి మొత్తం గుర్తుంచుకుంటుందని బిజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు యోహాన్, టిఎన్ఆర్‌పిఎస్ జిల్లా నాయకులు దుర్గయ్య అన్నారు. కుల వర్గీకరణ జరిగితే అట్టడుగు వర్గాలకు చెందిన ఎస్సీ కులాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల వర్గీకరణ కట్టుబడి ఉండడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి , గోండ కృష్ణ, బండి రమేష్, వెంకట్ గౌడ్, అగం గౌడ్, సత్య గౌడ్, దుర్గేష్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మరెల్లి అనిల్, దుర్గయ్య, కోనాపూర్ ఏసు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావుపై అక్రమ కేసులు తగవు

**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న తెలంగాణ ఉద్యమ కారులు, మాజీ మంత్రి హరీష్ రావుపై అక్రమ కేసులు బనాయించడం తగదని రాష్ట్ర రైతుబంధు సమితి మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ విమర్శించారు.బ్రోకర్ రాజకీయాలకు పేరు గడించిన చక్రధర్ గౌడ్ తో కాంగ్రెస్ కుమ్ముక్కై అక్రమ కేసులు బనాయించినట్లు ఆగ్రహం వ్య క్తం చేశారు. స్వంత పార్టీ నేతలే తనను పట్టించుకోవడం లేదని, స్వంత మంత్రులే తనకు విలువ ఇవ్వడం లేదని అధిష్టానం వద్ద సీఎం రేవంత్ రెడ్డి వాపోయిన విషయం నిజం కాదా? అని నిలదీశారు. ఇకనైనా ఎన్నికల్లో హామి ఇచ్చిన గ్యారెంటీలపై దృష్టి పెట్టాలని, లేకుంటే ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ సర్కార్ కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల రమేష్ గౌడ్, నిజామొద్దీన్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/గజ్వేల్:**చౌదర్ పల్లి ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు గురువులు, ప్రధానోపాధ్యాయులు, మండల, జిల్లా విద్యాశాఖ అధికారిగా వ్యవహరించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా హర్షిత, హెచ్ఎంగా శివరంజని, ఉప విద్యాశాఖ అధికారిగా ఐశ్వర్య, మండల విద్యాధికారిగా అర్జున్, ఆఫీస్ సబార్డినేట్ గా విష్ణువర్ధన్ రెడ్డి, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించి అనుభూతిని పొందారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులు సమయం వృధా చేయకుండా శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురువులు శశిధర శర్మ, శ్రీనివాస్, రాములు, కృష్ణారెడ్డి, వెంకటమ్మ, శైలజ, శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.

## రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా చేయాలి

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :**రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ఎస్సీ వర్గీకరణ చట్టంలో అన్ని కులాలకు రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా జరిగేలా చూడాలని ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి, మెదక్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు అస్తారుగళ్ల బాలరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మలిశెట్టి రవి లు డిమాండ్ చేశారు. శనివారం మెదక్ ఐబిలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ సమావేశం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మీద నియమితులైన జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ సమర్పించిన నివేదిక లోపభూయిష్టంగా ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే సక్రమంగా చేపట్టాలని జరిగినటువంటి కుట్రపూరితమైన లోపాలను పునసమీక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫదరేషన్ రాజు, మెదక్ జిల్లా అధ్యక్షులు ఏలూరి సంపత్ కుమార్, చెవిటి గట్టయ్య, అనసరం యాదగిరి తుడుము నరసింహులు, సంజీవులు, సురేష్, దేవేందర్, రంజిత్ యాదగిరి, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూలో సైన్స్ ఫెయిర్



**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్లో శుక్రవారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి మోడల్ స్కూల్ విద్యార్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల జిల్లా పరిషత్ పాఠశాలలలో చదివే విద్యార్థులు హాజరై వివిధ సైన్స్ పరికరాలను తయారు చేసి వాటి ఉపయోగాలను వివరిస్తూ ప్రదర్శించారు. ఈ సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు ఎంఈఓ తార సింగ్ ముఖ్యఅతిథిగా జరై బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పర్వీన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మల్లిఖార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు





**ప్రజాపక్షం /పటాన్ చెరు :** మల్లి ఖార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు రూ. 47,99,783 హుండి 6,18,694, టెండర్ల ద్వారా 20,82,116, టికెట్స్ ద్వారా రూ. 20,98,973, మొత్తం 47,99,783 మల్లి ఖార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు రూ. 47,99,783 హుండి 6,18,694, టెండర్ల ద్వారా 20,82,116, టికెట్స్ ద్వారా రూ. 20,98,973, మొత్తం 47,99,783 మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బీరం గూడ గుట్ట శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి హుండీ లెక్కించన ఆలయ ఈవో కమిటీ సభ్యులు తెలిపారు. అమీన్ పూర్ బీరం గూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లి ఖార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి హుండి ఆదాయాన్ని ఆల య కమిటీ ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ సందర్భంగా ఈవో శశిధర్ గుప్తా చైర్మన్ బైస సుధాకర్ యాదవ్ ,స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాల్లో బాగంగా మహా శివరాత్రి రోజున ఆరు లక్షల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని ఆరు రోజుల్లో స్వామి వారి హుండీ ఆదాయం సుమారు 6,18,694 రూపాయలు వచ్చాయని అన్నారు. స్వామి వారు కోరిన వారికి కొంగుబంగారమై వరాల నిచ్చే స్వామి గా శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి తరహాలో ఇక్కడ భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లిస్తారని అన్నారు. శనివారం రోజన మహా శివరాత్రి జాతర సందర్భంగ హుండీలు ఉండేద విప్పగా వచ్చిన ఆదాయం రూ. 6,18,694 లు వచ్చిందని చీఫ్ పెస్టీవల్ ఆఫీసర్ ఎస్ అన్నపూర్ణ పర్యవేక్షనలో కార్యనిర్వహణ అధికారి శశిదర్, చైర్మన్ సుధాకర్ యాదవ్, దర్మకర్తలు చంద్రశేఖర్ లక్ష్మి కాంతరావు మల్లేష్, మహిపాల్ రెడ్డి, దీపక్‌గౌడ్, మహేష్ కుమార్, ఎల్లయ్య, శ్రీనివాస్ నిర్మల అరుణ దేవి ,ప్రహ్లాద్ ప్రధాన అర్చకులు బీరం గూడ శివాలయ సేవసమితి ఆనంద్ రామకోటేశ్వర్‌రావు , చలపతి రాజు మొదలకు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతర సందర్బంగా వివిధ సేవా టికెంట్ల ద్వారా, 20,98,973లు, వివిధ టెండర్ల ద్వారా 20,82,116లు గత సంవత్సరం కన్నరూ. 10,10,982 రూపాయల ఆదాయం అధికంగా వచ్చింది.

## యుపిఎస్‌పై యుద్ధభేరిని విజయవంతం చేయండి




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ఎప్రిల్ ఒకటి నుండి అమలు చేయబోతున్న ఏకీకృత పెన్షన్ పథకం(యుపిఎస్) విధానంకు వ్యతిరేకంగా నేడు ధర్నాచౌక్‌లో జరిగే యుపిఎస్‌పై యుద్ధభేరిని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురాకుల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సిపిఎస్ వద్దంటూ రాష్ట్ర వ్యాప్తంగా దశాబ్ద కాలంగా పోరాటం జరుగుతుంని,కొత్తగా యుపిఎస్ పేరుతో ఉద్యోగుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్లకు తాకట్టుపెడుతుందని,దీనివల్ల ఉద్యోగుల జీవితాలు మరింత దుర్భరం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. యుపిఎస్ విధానంను వెంటనే ఉపసంహరించుకోవాలని,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలిపారు. సిపిఎస్ నుండి యుపిఎస్‌కు వెళ్లే విధానంను అదే శాఖ తయారు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వాలను,వాటి హక్కులను కాలరాయడమే అవుతుందని,సమాఖ్య స్పూర్తికి విరుద్ధమని అన్నారు. యుద్ధభేరికి రాష్ట్రంలోని రెండు లక్షల యాభై వేల ఉద్యోగ,ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు మాదుగుల శ్రీనివాస్,శ్రీనివాస్,నర్మద,రాజేశం, ఇస్మాయిల్,జొహన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు నివాళులు



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 20 మందితో స్థాపించిన ఎమ్మార్పీ ఉద్యమం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా పోరాటాలు జరిపిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులకు నిలిచింది. ఈ ఉద్యమం ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఉన్న సమయంలో చిన్న పిల్లల గుండా ఆపరేషన్ విషయంలో గొడవ పెట్టుకుని అట్టి విషయం ఒక ఉద్యమంలో చేపట్టిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉన్నది. అట్టి ఉద్యమ ఫలితం ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ కార్డు దారి తీసింది, ఈరోజు ప్రతి కుటుంబంలో ఆరోగ్యశ్రీ కార్డు ఉంది అంటే ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఫలితమే ఒంటరి మహిళల పెన్షన్ వికలాంగుల పెన్షన్ చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో ఉద్యమాలు చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు దక్కింది. 30 సంవత్సరాల ఉద్యమంలో మాదిగ జాతి బిడ్డలు తమ ప్రాణాలు లెక్క చేయకుండా ప్రాణాలను పణంగా పెట్టి చనిపోయిన అమరవీరులు ఆత్మకు శాంతి చేకూరాలని జోహార్ అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు కొమ్మట సుధాకర్, లద్ద రాజగోపాల్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మాట బాబు, మండల అధ్యక్షులు కొమ్మాట అమర్, జి.శంకర్, సిద్ధరాములు, జి.యేసు, జి.భూమయ్య, జి.స్వామి, గవ్వల నాగరాజ్, గవ్వల నరేష్, జెర్రిపోతుల అశోక్, లద్ద సిద్ధ రాములు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



**ప్రజాపక్షం / సంగారెడ్డిప్రతినిధిః** ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. శనివారం జిల్లా అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఆయా మండలాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రాలు పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓల తమ పరిధిలోని సెంటర్లను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో మొబైల్ పోన్లు అనుమతి లేదన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల మొబైల్ పోన్లో భద్రపరచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 54 పరీక్ష కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ అధికారులు ,పోలీస్ ,రెవన్యూ అధికారులతోనూ సంబందిత జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఇన్విజిలేటర్ లకు కూడా సెల్ఫోన్ అనుమతి లేదన్నారు. చీప్ సుపరెంటెండెంట్ ,డిపార్మెంటల్ అధికారులు ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలలో సెల్ పోన్ వినియోగించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలలో మహిళా విద్యార్థులను తనిఖీ చేయడానికి ప్రత్యేక ఎంట్రీ ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాలు నీడలో పరీక్ష నిర్వహంచాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలకు విద్యుత్ ,సానిటేషన్ ఇతర మౌళిక వస్తువులు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు జరిగేలా ఇంటర్మీడియట్ విద్యాధికారులు ఆయా డివిజన్ ల ఆర్డీలు ఇతర జిల్లా స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదుర్కొకుండా అవరసనమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు జరిగేలా చర్యలు అధికారులకు కలెక్టర్ సూచించారు.

# వేసవి కాలంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా విద్యుత్ సరఫరా

ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి: వేసవి కాలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని టిజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ సాయిబాబ తెలిపారు. శనివారం సీఎండి ముషారఫ్ ఆలీ ఫారూక్ విద్యుత్ శాఖ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో వేసవి కాలంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా పై తగు ఆదేశాలు జారీ చేశారు. సిద్దిపేట పట్టణంలోని జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం నుండి కాన్ఫరెన్స్ మీటింగ్‌లో సాయి బాబ మాట్లాడుతూ...టిజీఎస్పీడీసీఎల్ సీఎండి ముషారఫ్ ఆలీ ఫారూక్ ఆదేశాల మేరకు ముఖ్యంగా రైతాంగానికి విద్యుత్ సమస్య లేకుండా చూస్తామన్నారు. అలాగే డొమెస్టిక్, కమర్షయల్, ఇండ్రస్టీయల్ కన్స్యూమర్ అందరికీ నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. ఎక్కడైనా విద్యుత్ సమస్య తలెత్తితే వెంటనే ఆ ప్రాంతంలో ఉన్న విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. దీంతో అప్పటికప్పుడే విద్యుత్ సమస్య పరిష్కరిస్తామన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి జిల్లాలో ఎలాంటి విద్యుత్ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారి చంద్రమోహన్, డివిజన్ అధికారులు రామచంద్రయ్య, సుధీర్, తదితరులు ఉన్నారు.

## అచ్చంపేట పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలల ఘనంగా జరుపుకున్నారు. ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా పోషించి చక్కటి ప్రతిభను కనబరిచారు. ఇందులో డీఈవో గా మురళి, ఎంఇఓ గా అరవింద్, పాఠశాల హెచ్ఎం గా అర్చన, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా భాగ్యలక్ష్మి, హరిప్రియ, వరోదిని ప్రణతి, స్రవంతి, దీక్షిత, రాజేష్, అవినాష్, విష్ణు, పాల్గొన్నారు. ఇందులో ప్రథమ బహుమతి అర్చన, రెండవ బహుమతి భాగ్యలక్ష్మి, మూడో బహుమతి అవినాష్ పొందినారు.

## విధ్యార్థులే ఉపాధ్యాయలైన వేళ...



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పాంబండ ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులే ఉపాధ్యాయులుగా శనివారం విధ్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా అరవింద్, జిల్లా విధ్యాధికారిగా వినయ్, జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారిగా మనోజ్, మండల విధ్యాధికారిగా అభిలాష్, ఉపాధ్యాయులుగా ఆయేషా, మధుప్రియ, పల్లవి, లత, వ్యాయమ ఉపాధ్యాయులుగా చరణ్, ఉపాధ్యాయులుగా భూపాల్, రాఘవ, దీపక్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా ఒక్కరోజు తోటి విధ్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విధ్యార్థులు ఉన్నారు.

## కళాకారుడు కొమ్ముల శేఖర్‌గౌడ్‌కు పరామర్శ

### -జిల్లా పౌర సంబంధాల అధికారి ఏడుకొండలు

**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి :** తెలంగాణ సంస్కృతిక సారధి సంగారెడ్డి జిల్లా కళాకారుడైన కొమ్ముల శేఖర్ గౌడ్ అనారోగ్యంతో సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని సారధి జిల్లా టీమ్ లీడర్ అయిదాల సునీల్ ద్వారా తెలుసుకుని వెంటనే పరామర్శించారు. శేఖర్ గౌడ్ అనారోగ్యానికి గల కారణాలను కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. కళాకారులు విధి నిర్వహణలో జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని ,తమ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిస్థితులను బట్టి ప్రభుత్వం ద్వారా కల్పించాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలోడిపీఆర్ఓ తో పాటు తెలంగాణ సాంస్కృతిక సారథి సంక్షేమ సంఘం సంగారెడ్డి అధ్యక్షులు అయిదాల సునీల్ ఉన్నారు.

## బ్లడ్ ఫ్లూ నిర్ధారణ కాలేదు

### వెటర్నరీ డాక్టర్ ఫర్హీన్

**ప్రజాపక్షం/కౌడిపల్లి:**మండలంలో ఇప్పటివరకు బ్లడ్ ఫ్లూ నిర్ధారణ కాలేదని వెటర్నరీ డాక్టర్ ఫర్హీన్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని వెటర్నరీ ఆసుపత్రిలో విలేకరులతో ఆమె మాట్లాడారు. మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో గత వారం రోజులుగా కోళ్ల ఫారాలను కోళ్లు చనిపోతున్నాయని తమ దృష్టికి రాలేదని శనివారం సమాచారం అందడంతో వెళ్లి పరిశీలించడం జరిగిందని. సమాచారం అందులోపే కోళ్ల ఫారం మొత్తం ఖాళీ అయిందని కేవలం ఒక కోడి మాత్రమే ఉండడంతో దాంతోపాటు మరొక నాటుకోడిని సంగారెడ్డికి శాంపిల్ ల్యాబ్ పంపించినట్లు తెలిపారు. ఇప్పటికీ బర్డ్స్ అనేది నిర్ధారణ కాలేదని శాంపిల్స్ రిజల్ట్ వచ్చాకే ఏ విషయం తెలుస్తుందని ఆమె అన్నారు. చనిపోయిన కోళ్లను కచ్చితంగా గుంత తీసి ఉప్పు వేసి పూడ్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య, సహాయకురాలు నాగరాణి తదితరులు ఉన్నారు.

# దేశానికి శాస్త్ర సాంకేతిక విజ్ఞానం చాలా అవసరం

ఐఐటి హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సైన్సు ఎగ్జిబిషన్ పరిశీలన

- జిల్లా కలెక్టర్ కలెక్టర్ క్రాంతి వల్లూరు.






**ప్రజాపక్షం / సంగారెడ్డిప్రతినిధి:** కంది శివారులోని ఐఐటి హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన సైన్సు ఎగ్జిబిషన్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఐఐటి హెచ్‌లో ఏర్పాటు చేసిన సైన్సు ఎగ్జిబిషన్ ఐఐటి డైరెక్టర్ పి.ఎస్ మూర్తితో కలిసి కలెక్టర్ క్రాంతి వల్లూరు తిలకించారు. విద్యార్థులు చేసిన పర్యావరణ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన వ్యవసాయ ఉత్పత్తుల తరిగి పోయే తరిగి పోని ఇంధన వనరుల గురించి చేసిన ప్రాజెక్టులు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్బంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత నూతన విజ్ఞానం పెంపొందించడానికి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. విద్యార్థులు తయారు చేసిన రైతుల సాదారణ సమస్యలు ,జంతువుల నుండి పంటలు ఏలా కాపాడుకోవాలి, రైలు ప్రమాదాల నివారణ ,పర్యావరణ ,కాలుష్యం లాంటి ప్రాజెక్టుల వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోకరంగా ఉంటుందన్నారు.శాస్త్ర సంకేతిక మన దేశానికి భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరమని భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లో ఉన్నదని విద్యార్థులు ప్రశ్నలు అడగడం నేర్చుకోవడం సబ్జెక్టులో కాన్సెప్ట్ ఆర్థం చేసుకోవాలని తెలిపారు. బట్టీ పద్దతులకు స్వస్తి చెప్పి సబ్జెక్టుల యొక్క మూలల నుంచి బేసిక్స్ నేర్చుకోవాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో వచ్చే వ్యర్థాల నీటి ఉపయోగాలు చెట్ల పెంపకం పట్ల విద్యార్థుల అవగాహన ఉంటేనే భవిష్యతులో దేశం మరింత ముందుకు వెళ్లడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,కళాశాల ఆద్యాపకులు ,అధికారలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం దగ్ధం



**ప్రజాపక్షం/దుబ్బాక:** ఇంటి బయట నిలిపిన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించి, దగ్ధం చేసిన ఘటన దుబ్బాక మున్సిపాలిటి పరిధిలోని లచ్చపేటలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం.... లచ్చపేటకు చెందిన కోదారి నరేశ్ రోజు మాదిరిగానే తన ద్విచక్ర వాహనన్ని ఇంటి ముందు పార్కింగ్ చేసి ఇంట్లో నిద్రించారు. ఈ క్రమంలోనే అర్ధరాత్రి రెండు గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంకు నిప్పు పెట్టారు. దీనిని గమనించిన నరేశ్ కుటుంబ సభ్యులు బైక్‌పై నీరు పోసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు సులభతర బోధన



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** విద్యార్థులకు కృతాధార పద్ధతిలో, సులభంగా అర్థమయ్యే పద్ధతిలో బోధన చేసేందుకు ప్రొజెక్టర్ ఎంతో ఉపయోగపడుతుందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనకయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని మునిగడప ప్రాథమిక పాఠశాల గ్రాంట్స్ నుండి హెచ్ఎం సామలేటి శ్యామల ఏర్పాటు చేసిన ప్రొజెక్టర్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ , ప్రొజెక్టర్ ద్వారా బోధించడం ఎంతో సులభతరమవుతుందన్నారు. విద్యార్థులు శ్రద్ధతో నేర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, కృష్ణ, భగవాన్‌రెడ్డి, రేఖతదితరులు పాల్గొన్నారు.

## ఒకవైపు ఎండలు ... మరోవైపు లో ఓల్టేజ్

-ఎండుతున్న పంటలు.. పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం / హత్నూర :** ఒక వైపు ఎండలు, ముదరడం లోఓల్టేజ్ తో పంటలు ఎండుతున్నాయి ఇందువలన రైతులు ఆగమవుతున్నారు. అయిన అధికారులు పట్టించుకోవడం లేదు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని కాసాల గ్రామంలో లోఓల్టేజ్ విద్యుత్ సప్లై కావడంతో బోరు మోటర్లు నుంచి నీరు రాకపోవడంతో వేసిన పంటలు ఎండుతున్నాయి. విద్యుత్ సమస్య ఉందని తెలిపిన అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నారు. రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. కాసాల గ్రామంలోని ఒకే ట్రాన్స్‌ఫార్మర్‌కు 24 బోర్లు ఉండడంతో కరెంటు సప్లై లో ఓల్జేజ్ ఏర్పడడంతో బోరు మోటార్ల నుంచి నీరు రాక పోగా తరుచు మోటర్లు కాలిపోవడంతో రైతుల పరిస్థితి ఆద్వానంగా మారింది. అధికారులు స్పందించి మరో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని లో ఓల్టేజ్ సమస్య తీర్చాలని కోరుతున్నారు. ప్రస్తుతం వరి పంట చేతికి వచ్చే దశలో ఉందని విద్యుత్ అధికారులు స్పందించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించాలని రైతులు కోరుతున్నారు.

**విద్యుత్ అధికారులు పట్టించుకో-వడం లేదు. .. రైతు సాకలి సుభాస్**

కరెంటు లోఓల్టేజ్ సప్లై కావడంతో బోర్ల నుంచి నీటి సరఫరా కాక పంటలు ఎండిపోతున్నాయని సాకలి సుభాస్అనే రైతు ఆవేధన వ్యక్తం చేశారు. చెమటోడ్చి మందులు ,పెట్టుబడులు(లాగోడి) పెట్టి వరి నాట్లు వేస్తే పొట్టదశకు వచ్చే సరికి పంటలు ఎండిపోవడం తీవ్ర నష్టం వాటిల్లుతుందని అందుకు విద్యుత్ అధికారులు స్పందించి ఇంకొక ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. లేకపోతే పంట ఎండి నష్టపోయి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తే ఆత్మహత్యే శరణ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## మాదిగ అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

✻ మాదిగ జేఏసి అధ్యక్షులు యాదగిరి డిమాండ్



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మాదిగ ఉద్యమంలో ఆసువులు బాసిన మాదిగ అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాదిగ జేఏసి జగదేవ్‌పూర్ మండల అధ్యక్షులు మాసపాక యాదగిరి డిమాండ్ జేశారు. శనివారం ఎమ్మార్పీఎస్ ఆదిధ్వర్యంలో మాదిగ అమర వీరుల సంస్మరణం దినం సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరుల చిత్రపటాలకు జోహర్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ ఆవిర్భావం నుండి నేటి వరకు ఎస్సీ వర్గీకరణతో పాటు సమాజంలో వున్నా అన్ని వర్గాల పేదల కోసం పోరాటం చేసి ప్రాణాలు కోల్పోయిన వీరుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత పాలక పక్షంపై ఉందని ఆయన అన్నారు. పేదల కోసం పోరాటం చేసిన ఉద్యమ ఘనత ఎమ్మార్పీఎస్‌కు దక్కుతుందన్నారు. ముప్పై ఎళ్ల ఎబిసిడి వర్గీకరణ ఉద్యమం న్యాబద్ధంగా అన్ని వర్గాల ప్రజల సహకారంతో సాధించామని, అందుకే న్యాయబద్ధమైన పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరుల కుటుంబాలకు రూ. 25 లక్షల చోప్పున ఎక్సిగ్రేషియా చెల్లించాలని యాదగిరి డిమాండ్ చేశారు. తెలంగాణ అమర వీరులతో సమానంగా వీరికి కూడ అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాని కోరారు. మాదిగల జనాబా ప్రకారం చట్టసభల్లో 11 శాతం రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం మాదిగ అమరవీరుల స్థూపం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్‌పల్లి రాజు, ప్రధానకార్యదర్శి మచ్చ గణేష్, ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షులు రామస్వామి, నాయకులు గడ్డం వెంకటేష్, బాలకృష్ణ, మల్లేశం, సురేందర్,స్వామి, మద్మారావు, కనకయ్య, చిరంజీవి, అరుణ్, స్వామి, ఆకాష్,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుంటుంబానికి కాంగ్రెస్ నాయకులు పరామర్శ

**ప్రజాప్రక్షం/గూడూరు;** మహబూబాబాద్ జీల్లా గూడూరు మండలం గోల్లగూడెం చెందిన కాంగ్రెస్ నాయకులు కంచ వెంకన్న తల్లి కోమురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె దిశదినకర్మకు మహబూబాబాద్ జీల్లా కాంగ్రెస్ జీల్లా మండల నాయకులు కత్తి స్వామి నూనవత్ రమేష్ నాయక్ ఎండి యాకుబ్‌పాష వెళ్లి పరామర్శించి అమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈసందర్బంగా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామి ఇచ్చారు.అదేవిధంగా కోమ్మాలునాయక్ బీరం శ్రీపాల్ రెడ్డి వెళ్లి సైతం ఆమే కుటుంబానికీ సందర్శించి చిత్రపటానికీ పూలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కన్నబోయిన వెంకన్న కోర్నె కుమారస్వామి మండల మల్లేష్ శివ యాదగిరి యుగంధర్ ప్రవీణ్ నవీన్ రమేష్ తదితరులు పాలోగన్నారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి




**ప్రజాపక్షం/సిద్దిపేటః** ఎంఎన్ఆర్ఈజీఎస్‌లో చేపట్టిన సిసి రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల్లో మరుగుదొడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు తదితర నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం మనుచౌదరి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎంఎన్ఆర్ఈజీఎస్‌లో చేపట్టిన సిసి రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల్లో మరుగుదొడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు తదితర నిర్మాణ పనుల ప్రగతి పై మండలాల వారీగా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గరిమా అగర్వాల్‌తో కలిసి డిఆర్డిఓ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో మౌలిక వసతుల పెంపుదలకు చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని, పూర్తయిన నిర్మాణాల ఎంబి రికార్డ్ చేయాలని, పెండింగ్ పనులు ఉంటే వెంటనే ప్రారంభించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పంచాయతీరాజ్ ఈఈలు శ్రీనివాస్‌రెడ్డి, చిరంజీవి, డిఈలు, అన్ని మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో ఘనంగా బాల్య మిథరుల ఆత్మీయ సమ్మెళనం



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** సిద్దిపేటలో బాల్యమిత్రుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. దాదాపు 35 సంవత్సరాల తర్వాత కలుసుకున్న బాల్య మిత్రులు తమ చిన్ననాటి మధురానుభూతులను, ఆత్మీయుతలను పంచుకున్నారు. మూడున్నర దశాబ్దాల తర్వాత కలుసుకున్న ఆత్మీయ మిత్రులు ఒకరి ఒకరు చూసుకుని పరస్పరపరిచయాలు చేసుకోని ఆలింగనం చేసుకున్నారు. 1988 బ్యాచ్‌గా ఏర్పడి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ , పలువురు ఆర్థిక సహాయం అందజేశారు. ఆత్మీయ కలయికకు సహకరించిన వినోద్ మొదానీని అందరూ అభినందించారు. కార్యక్రమంలో వంశీధర్‌రావు, సురేందర్, ఆశోక్, సిద్దులు, పాండు,నరేందర్, ఫయాజ్, కొండల్, శ్రీను, మోహిన్ బాబా, నర్సింగరావు, సత్యనారాయణ, ఆనంద్, ఉత్తంరావు, కనకయ్య, రాజ్ బహుదూర్, రాజేశ్, ఓంప్రకాశ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువుల బహుకరణ



**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జీల్లా గూడూరు మండలం బోల్లేపల్లి ఎంపి యుపిఎస్ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన బుర్ర వేణు తండ్రి బుర్ర రామచంద్రయ్య మాజీ పాఠశాల విద్యా కమిటి చైర్మన్ వ్యవహరించి కారణంగా ఆయన జ్ఞాపకార్థంగా కోసం పాఠశాలకు పది వేల రూపాయాలు విలువగల డ్రమ్స్ అన్ని రకాల ఆటలకు సంబంధించిన బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానో పాద్యాయుడు ఆనంద్ ఏఏపిసి చైర్ పర్సన్ రేణుక మాజీ ఎంపిటిసీ వీరస్వామి పారయ్య పిఆర్టియు మండల అధ్యక్షుడు రవిచంద్ర సీఆర్పి నరేష్ చింత బాలయ్య ఏకాంతం కూమారస్వామి మధుకర్‌రెడ్డి రామచంద్రయ్య నెహ్రు తదితరులు పాల్గోన్నారు.

# 25 ఏళ్ల తర్వాత తెరిచిన ఎన్‌హెచ్ 163

ఏటూరునాగారం ఏఎస్‌పి శివం ఉపాధ్యాయ



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్ ముందు నుండి 25 ఏళ్ల తర్వాత రోడ్డు మార్గానికి మోక్షం కలిగింది. ములుగు జిల్లా ఎస్‌పి డాక్టర శభరీష్, పిఐపిఎస్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం ఏఎస్‌పి శివం ఉపాధ్యాయ ఐపిఎస్ సూచనల మేరకు అన్ని విధాలుగా పటిష్ట భద్రత చర్యలు తీసుకొని ఎన్‌హెచ్ 163 జాతీయ రహదారిని శనివారం ఉదయం ఏటూరునాగారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏఎస్‌పి శివం ఉపాధ్యాయ ఐపిఎస్ ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్‌లు రోడ్డు మార్గం గేట్లు ఎత్తివేసి తెరవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్‌పి శివం ఉపాధ్యాయ ఐపిఎస్ మాట్లాడుతూ గత 2001లో నక్సల్స్ పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసి ఐదుగురిని హతమార్చారు. అప్పుడు ప్రధాన రోడ్డు పోలీస్‌స్టేషన్ ముందు నుండి ఉండడంతో మందు పాతర్లను ట్రాక్టర్లలో అమర్చి పేల్చి వేశారు. అప్పటి ఎస్ఐ, ప్రస్తుత ఏసిపి కిరణ్ కుమార్ ఎదురు దాడి చేసి వీరోచితంగా పోరాడారు. నాటి నుండి నేటి వరకు భద్రత చర్యల్లో భాగంగా రోడ్డు మార్గం గేట్లు మూసివేసి దారి మరలించడం జరిగింది. కాగా ప్రస్తుతం ఈ రోడ్డు మార్గం 25 ఏండ్ల తర్వాత తిరిగి ప్రజలు వాహనదారుల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధిలో భాగంగా తిరిగి నేడు ఇట్టి ఎన్‌హెచ్ 163 జాతీయ రహదారిపై గేట్లు ఎత్తివేసి ప్రారంభం చేయడం జరిగింది. జాతీయ రహదారిపై మూసివేసిన గేట్లు ఎత్తివేయడంతో ప్రజలు, వాహనదారులు, పోలీస్‌శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు, శంకరాజపెల్లి గ్రామానికి చెందిన మృతుల పూజారి పుష్పలత, శంకరాజుపల్లి గండం అనసూర్య, రొయ్యూరు కావిరి మధుల కుటుంబాలను బిఆర్‌ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మ ణ్‌బాబు శనివారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట తాడూరి రఘు, ఎండి వలీ బాబా, కాకులమర్రి ప్రదీప్‌రావు, కురుమ శ్రీనివాస్, ఆత్మూరి రాంబాబు, కొండగొర్ల తిరుపతి, గట్టు నరసింహులు, జిట్టా ఈశ్వర్, సోదారి రమేస్, అల్లంల బుచ్చయ్య, అజహార్ పాషా, దుర్గం లక్ష్మ ణ్, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా ఎంబరి సౌజన్య

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నిర్మల్ సెగ్మెంట్ జనరల్ సెక్రటరీగా నియమించడం జరిగిందని ఎంబరి సౌజన్య తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి తనవంతు కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నందున గుర్తించి తనకు ఈ పదవి దక్కడం గౌరవంగా ఉందని అన్నారు.ఈ పదవి దక్కడం గౌరవంగా ఉందని అన్నారు.ఈ పదవి రావడానికి కృషి చేసిన జిల్లా డీసీసీ అధ్యక్షులకు కాంగ్రెస్ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షులు,నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంబరి గంగాధర్ కృషి మరువలేనిది అన్నారు.

# దొంగ అనుమతులతో రైతుల కష్టం దళారుల పాలు

పర్మిషన్లు తెచ్చిన వారిపై కేసు నమోదు చేయాలి బి అర్ ఎస్ నాయకుని డిమాండ్



**ప్రజాపక్షం / హుస్నాబాద్ 1 .** హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో రైతుల పండించిన పంట దళారుల పాలు అవుతున్న దొంగ అనుమతుల తెచ్చి కొంత మంది రాజకీయ నాయకులు అధికారుల పై ఒత్తిడి తెచ్చి దొంగ పర్మిషన్లు తెచ్చి రైతుల నుండి తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసి కోట్లాది రూపాయల రైతుల కష్టంను దోచుకుంటున్న దళారులపై అనుమతులు ఇచ్చిన అధికారులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి దోసులపై చట్టపరమైన చర్యలు తీకుకొవాలని బారతరాష్ట్ర సమితి అధికార ప్రతినిధి ఐలేని మల్లికారుజన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అయన హుస్నాబాద్‌లో విలేకరులతో తమాట్లాడుతూ హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో 2024లో సిసి ఐ కొనుగోళ్ల1.75 క్వింటాళ్ల కొనుగొళ్లు చేసినట్లు తెలపారు. అందులో దళారులే ఎక్కువ మంది ఉన్నరని అరోపించారు. అధికారుల నుండి తప్పుడు అనుమతుల తెచ్చి సిసి ఐ నుంచి తక్కువ ధరకు కొని అదే సిసి ఐ ఎక్కువ ధరకు అమ్ముతు రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని అరోపించారు. హుస్నాబాద్ మండలంలో వ్యవసాయ అధికారుల 10వేల ఎకరాల పంట చూపిస్తున్న అందుకు 1.73 క్వింటాళ్ల పత్తి ఎక్కడ నుంచి వచ్చిందో తెలుపాలని డిమాండ్ చేశారు. పత్తి కొనుగొళ్ల పూర్తి స్థాయిలో విచారణ జరిపించి అధికారులపై అక్రమనలకు పాల్పడిన నాయకులపై పూర్తి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు . కంటి తుడుపూగా అధికారులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటే బిఅ ర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో అందోళన చేసదుతామని హెచ్చించారు.

## జ్యోతిరావుపూలే బిసి వెల్ఫేర్ గురుకులంలో స్ఫూర్తి కార్యక్రమం



**ప్రజాపక్షం/ఖానాపూర్:** వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఖానాపూర్ మండలంలోని అయినపెల్లి గ్రామంలోని జ్యోతిబా పూలే బిసి వెల్ఫేర్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు నుండి 4.30 గంటల వరకు స్ఫూర్తి కార్యక్రమం 8, 9, 10 తరగతుల విద్యార్థినులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయాధికారి కె అనురాధ, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ జయశ్రీ, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బి సువర్ణ భాస్కర్, పాఠశాల సిబ్బంది, ధర్మరావుపేట క్లస్టర్ ఏఈవో ఎండి అంకుషావలి, 8, 9, 10వ తరగతులకు చెందని విద్యార్థినులు, 200 మంది పాల్గొన్నారు.

## యూరియా కొరత సృష్టించద్దు

**ప్రజాపక్షం/దిలావర్పూర్:** దిలావర్పూర్ మండలంలోని గుండంపల్లి గ్రామ రైతు వేదికలో శనివారం రోజున మండల ఫర్టిలైజర్ డీలర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యూరియా ను కొరత చూడొద్దని అలా చేస్తే,లైసెన్స్ రద్దు చేస్తామని యూరియా,ఎరుపులను,రైతులకు అధిక రేట్లకు అమ్మొద్దని లింకులు పెట్టొద్దని డీలర్లకు సూచించారు.ఇతర రసాయనిక ఎరువులు అధిక ధరలకు విక్రమయించకూడదని ఆయన పేర్కొన్నారు.ఎవరైనా అధిక ధరలకు విక్రయించిన విషయం తెలిసినట్లయితే వారిపై చర్యలు చేపడతామని హెచ్చరించారు.ఇందులో ఇన్పుట్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో మాదిగ అమరవీరుల దినోత్సవం



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూరునాగారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో వేంపల్లి జాషువా మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ అమరులైన అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వమని ఎస్సిల ఏబిసిడి వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి మీ ఆశయ సాధనలో సాధించి తీరుతామని వారు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు వావిలాల సాంబశివరావు మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు ఎంపెల్లి శంకర్ మాదిగ, దేపక సతీష్, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు, ఎంఎస్‌పి జిల్లా నాయకులు ఆత్మూరి లక్ష్మ ణ్, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు పడిదల సతీష్, మండల సీనియర్ నాయకులు మామిడి రాంబాబు, ఎంఈఎఫ్ జిల్లా నాయకులు కర్నె రమేష్, పరికి వేణు, మండల సీనియర్ నాయకులు ఎంఈఎఫ్ మండలాధ్యక్షులు ఎంపల్లి అబ్బాస్, ఎల్లయ్య మాదిగ, మామిడి రాంబాబు, పారిశుధ్య కార్మికుల డివిజన్ కన్వీనర్ ఎంఎస్‌పి మండల అధికార ప్రతినిధి సిలివేరి అన్నమయ్య, వేంపల్లి నగేష్, కళ్లెం రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## మా అమ్మ నాన్న ఫౌండేషన్ సేవలు అమోఘం..ఎమ్మార్వో

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** ఎమ్మార్వో మోతిరాం సమక్షంలో 50 మంది నిరుపేదలకు నూతన బట్టల పంపిణీ మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ యం.ఆంజనేయులు కూతురు అల్లుడు బి.క్షేమ సుమిత్ కుమార్ 2వ పెళ్లి రోజున పురస్కరించుకొని మోహలా గ్రామంలో కార్యక్రమం ఏర్పాటు చేసి తహాశీల్దార్ మోతిరాం హాజరై మహారాష్ట్ర వలస కూలీలకు దాదాపు 50 మందికి నూతన బట్టల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం.ఆంజనేయులు లోకేశ్వరం సర్వేయర్ సునీత్ రమేష్ సుధాకర్ భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

**ప్రజాపక్షం/దిలావర్పూర్:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని దిలావర్పూర్ కేజీబీవీ ప్రత్యేక అధికారి అపర్ణ అన్నారు.శనివారం రోజు స్థానిక పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు,నాటకాలు ఆకట్టుకున్నాయి.అనంతరం ఎస్ఓ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థానాలలో ఉండాలని కోరారు.

# పెరాలిసిస్ పెషేంట్‌కు ఆర్థికసాయం అందజేత



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** మండలంలోని శంకరాజుపల్లి గ్రామానికి చెందిన పెరాలిసిస్ పెషేంట్ పోలం సురేష్ గత ఆరు నెలలుగా పెరాలసిస్ వచ్చి వైద్యం చేసుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బ్లాక్ యూత్ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ స్పందించి శంకరాజుపల్లి కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు తాటి నీలాద్రి ఆధ్వర్యంలో 8500 ఆర్థిక సాయం అందించారు. తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనుముల లక్ష్మయ్య, పోలం వెంకటేష్, బాసాని రాకేష్, జాడి రమేష్, వాసం రాంబాబు, బొడ్డు ముకుందరావు, అనుము సంపత్, రెడ్డి లక్ష్మినారాయణ, ఆత్మూరి నేతాజి, ఆత్మూరి ఎల్లయ్య, మెకానిక్ శివాజీ, దుర్గం అర్జున్, రెడ్డి గణేష్, చింత మహేష్, అనుము శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌ను వెనక నుంచి ఢీకొట్టిన లారీ..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ లో గల సిగ్నల్స్ వద్ద ఓ వ్యక్తి బైక్ ను ఆపి ఉండగా..వెనుక నుంచి ఓ లారీ ఢీకొట్టిన ఘటన శనివారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.ఉట్నూర్ కు చెందిన వసంతరావ్ నిర్మల్ రూరల్ మండలంలోని డ్యాంగాపూర్‌లో గల ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు.నిర్మల్ లోనే నివసిస్తుంటాడు.పని నిమిత్తం శనివారం సాయంత్రం బయటకు వెళ్లిన వసంతరావు శివాజీ చౌక్ లో సిగ్నల్ పడడంతో,బైక్ ఆపాడు.అదే సమయంలో వెనుక నుంచి ఓ లారీ ఢీ కొట్టింది.దీంతో వసంతరావు బైక్ పై నుంచి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని,కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఆ వ్యక్తి హెల్మెట్ ధరించడంతో ప్రాణాపాయం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు.